www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 206 | హైదరాబాద్ | సోమవారం | 17-11-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత


**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టుకున్నారు. షార్జా నుండి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద 11 బంగారు కడ్డీలను అధికారులు గుర్తించారు. ఐరన్ బాక్స్ లలో వ్యక్తి బంగారాన్ని పెట్టి తీసుకురాగా అనుమానం వచ్చి అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బంగారం కడ్డీలు బయటపడ్డాయి. వాటిని చూసి అధికారులే కంగు తిన్నారు. బంగారం విలువ దాదాపు రూ.1.55 కోట్లు ఉంటుందని అధికారులు అంచనావేస్తున్నారు. బంగారం తరలిస్తున్న వ్యక్తిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా రేంజ్ లో బంగారం తరలిస్తున్నట్టు వీడియో చూస్తే అర్థం అవుతుంది.



# రేవంత్ రెడ్డి పవర్ ఫుల్

**తిరుగులేని నేతగా ఎదిగిన సీఎం**
**అధిష్ఠానం నుంచి ముఖ్యమంత్రికి అభినందనలు**



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త జోష్ నెలకొంది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిపై అధిష్ఠానంలోనుంచి వస్తున్న అభినందనలు, సూచనలు – ఆయన పార్టీలోనూ తిరుగులేని నేతగా స్థిరపడుతున్నారనే భావనను బలపరుస్తున్నాయి. ఇటీవలి సమావేశాలు, నాయకత్వం నుంచి వచ్చిన మెసేజ్... ఇవన్నీ రేవంత్‌కి 'ఫుల్ పవర్' ఇచ్చే దిశగా ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**రేవంత్‌కి పూర్తి స్వేచ్ఛ?**

జూబ్లీహిల్స్ ఫలితాల తర్వాత ఢిల్లీలో జరిగిన చర్చలలోనూ, కాంగ్రెస్ హైకమాండ్

..మిగతా 2లో



# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో కొత్త ఊపు

**పట్టు బిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**నగరంలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ**
**మధ్యతరగతిలో కాంగ్రెస్ పార్టీపై సాఫ్ట్ కార్నర్**
**ఇదే ఊపుతో స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ సాధించిన విజయం కేవలం ఒక ఉప ఎన్నిక గెలుపుగా మాత్రమే కాకుండా, తెలంగాణ రాజకీయ సమీకరణల్లో జరుగుతున్న మార్పులకు సూచికగా విశ్లేషకులు భావిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు ముగిసి ఒక్క సంవత్సరం కూడా పూర్తి కాక ముందే, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ప్రస్తుతం పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టు బిగించారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఇదే ఊపుతో స్థానిక ఎన్నికలకు పార్టీ వెళ్లబోతున్నది.

**పట్టణ ఓటరు కాంగ్రెస్ వైపు?**

జూబ్లీహిల్స్ వంటి అధిక చదువుకున్న, అవగాహన గల ఓటర్లున్న నియోజకవర్గంలో గెలవడం పార్టీకి వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందించింది. గత రెండుసార్లు GHMC ఎన్నికల్లో



..మిగతా 2లో



## టోక్యో డెఫ్లింపిక్స్ 2025లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్

**శ్రీకాంత్ కు కోటి 20 లక్షల రూపాయల ప్రోత్సాహం - క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**
**జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను పెంచే యోచన చేస్తాము**
**హన్మకొండలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ని ప్రారంభించిన మంత్రి**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

తెలంగాణ షూటర్ ధనుష్ శ్రీకాంత్ కు తెలంగాణ ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం రూ.కోటి 20 లక్షల నజరానా ఇస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభంలో మంత్రి వాకిటి శ్రీహరి ఈ ప్రకటన చేశారు. టోక్యోలో జరుగుతున్న డెఫ్లంపిక్స్‌లో హైదరాబాద్‌కు చెందిన షూటర్ ధనుష్ శ్రీకాంత్ గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. పురుషుల విభాగంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పోటీలో ధనుష్ శ్రీకాంత్ ఈ ఘనత సాధించాడు. తెలంగాణకు చెందిన షూటర్ ధనుష్ శ్రీకాంత్ జర్మనీ సుహల్ లో 2023 లో జరిగిన

..మిగతా 2లో

## రేవంత్ వర్సెస్ మెస్సీ టీం

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్
తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా మార్చు
ప్రపంచానికి గ్రామీణ స్థాయి స్కిల్స్
పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్




## నా సోదరిని అవమానిస్తే ఊరుకోను

**లాలూ కుటుంబంలో బయటపడ్డ విభేదాలు**
**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు రోహిణి ఆచార్య ప్రకటన**
**చెల్లి అవమానాన్ని సహించలేనన్న అన్న తేజ్ ప్రతాప్**
**కుటుంబాన్ని టార్గెట్ చేస్తే పాతి పెడతానంటూ హెచ్చరిక**
**సంకేతం ఇవ్వాలంటూ తండ్రి లాలూకు భావోద్వేగ పిలుపు**
**ఆర్జేడీ ఓటమి తర్వాత మొదలైన అంతర్గత కలహాలు**

**నేషనల్‌బ్యూరో, సిద్దిపేట పవర్ :**

బీహార్ రాజకీయాల్లో కీలకమైన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. లాలూ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఎన్నికల ఓటమిపై ప్రశ్నించినందుకు తనను అవమానించి, ఇంటి నుంచి గెంటేశారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామంపై ఆమె సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తన సోదరిని అవమానించిన వారిని "గొయ్యి తీసి పాతి పెడతా" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయానికి గల కారణాలను ప్రశ్నించిన తర్వాత తనను తీవ్రంగా అవమానించారని రోహిణి ఆరోపించారు. తన తండ్రికి కిడ్నీ

..మిగతా 2లో

## ఐబొమ్మ బప్పం టీవీ క్లోజ్

**దమ్ముంటే పట్టుకోండని సవాల్ విసిరిన రవి**
**ఛాలెంజ్‌గా తీసుకున్న సైబర్ క్రైం పోలీసులు**
**అరెస్ట్ చేసి వెబ్‌సైట్ లాగిన్స్ వివరాలు రాబట్టి..**
**ఐబొమ్మ వైబ్‌సైట్లను క్లోజ్ చేసిన అధికారులు**
**నేడు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్**

IBOMMA




## తొలి టెస్టులో ఘోర పరాజయం...

**ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం**
**30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి**
**15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపు**
**డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా**
**నాలుగో స్థానానికి పడిపోయిన భారత్**
**కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకం**




## ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

**రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం**
**రామోజీ ఫిల్మ్ సిటీ తెలంగాణకు నాలుగో అద్భుతం అన్న సీఎం రేవంత్ రెడ్డి**
**ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరు**
**తెలుగు సినిమా ఎదుగుదలలో ఆర్‌ఎఫ్‌సీ పాత్రను కొనియాడిన ముఖ్యమంత్రి**
**ఈనాడు, ఈటీవీ తెలుగు ప్రజల జీవితంలో భాగమయ్యాయని వ్యాఖ్య**
**రామోజీ ఆశయాలను కొనసాగిస్తున్న కుటుంబాన్ని అభినందించిన రేవంత్**



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు 2025 ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి 'నాలుగో అద్భుతం'గా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకలో రామోజీ రావు దార్శనికతను, ఆయన సేవలను ప్రముఖులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

..మిగతా 2లో

## పంట కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

**6 లక్షల మెట్రిక్ టన్నులే కొన్న ప్రభుత్వం**
**ఇంకా బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి**
**బకాయిలు ఇవ్వకుండా ఆపుతున్న ప్రభుత్వం**
**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు**

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

తెలంగాణ వ్యాప్తంగా పంట కొనుగోళ్లలో ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 85 లక్షల మెట్రిక్

..మిగతా 2లో



# రేవంత్ రెడ్డి పవర్ ఫుల్

మొదటిపేజీ తరువాయి

స్పందనలోనూ ఒక అంశం స్పష్టమైంది- రేవంత్ స్ట్రాటజీపై పార్టీ టాప్ లీడర్‌షిప్ సంతృప్తిగా ఉందని. క్యాడర్ నడిపించడం, బలమైన నిర్ణయాలు తీసుకోవడం, ప్రత్యర్థులపై పోరాడే తీరు... ఇవన్నీ హైకమాండ్‌ను ఆకట్టుకోవడం రేవంత్‌కు పెద్ద ప్లస్ అయింది. దీంతో తదుపరి కీలక నిర్ణయాల్లో రేవంత్‌కు మరింత స్వేచ్ఛ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**పార్టీలోనూ తిరుగులేని నేత?**

రేవంత్ వైపు పార్టీ మొత్తం ఆకర్షితమవుతున్న దృశ్యం ఇప్పుడు మరింత స్పష్టమవుతోంది. జూబ్లీహిల్స్ విజయంతో ఆయన నాయకత్వంపై ఉన్న సందేహాలు తొలగిపోయాయని కాంగ్రెస్ వర్గాల అంచనా. ఎదురు స్వరాలు కూడా క్రమంగా తగ్గుముఖం పట్టాయి. శాసనసభలోనూ, పార్టీ కార్యక్రమాల్లోనూ రేవంత్ మాటే ఫైనల్ అన్నదానికి ఇటీవలి పరిణామాలు నిదర్శనం.

**ఇక రేవంత్ మరింత దూకుడా?**

ఎన్నికల్లో స్వల్ప పరాజయాలు ఎదురైనా—ఆ తర్వాత ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాలు, చురుకైన పర్యటనలు, ప్రత్యర్థులపై దూకుడైన శైలి... ఇవన్నీ ఆయన్ని మరింత యాక్టివ్ మోడ్‌లోకి తీసుకెళ్లాయి. ఇప్పుడు అధిష్ఠానం మద్దతు మరింత బలపడటంతో రాబోయే నెలల్లో రేవంత్ దూకుడు పెరగడం ఖాయం. అభివృద్ధి పనులు, రాజకీయ వ్యూహాలు, పార్టీ బలోపేతం—మూడింట్లోనూ వేగం పెంచే అవకాశం ఉంది.

**ముందు రాజకీయ సమీకరణలు ఎలా?**

చోటుచోటు జరుగుతున్న స్థానిక ఎన్నికలు, పార్టీ అంతర్గత పునర్ వ్యవస్థీకరణ... ఇవన్నీ రేవంత్ నాయకత్వంలోనే సాగనున్నాయి. హైకమాండ్ నుంచి ఫుల్ సపోర్ట్ లభిస్తే రేవంత్ పార్టీని తన స్టైల్లో నడిపించే అవకాశం ఉంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల వరకు కాంగ్రెస్‌లో 'రేవంత్ యుగం' కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి.



# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో కొత్త ఊపు

మొదటిపేజీ తరువాయి

నగర ఓటర్లు కాంగ్రెస్‌ను పెద్దగా పట్టించుకోకపోవడం... బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగడం... ఈ నేపథ్యాల్లో ఈ విజయం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వంపై నగరంలోని మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి వర్గాలకు సాఫ్ట్ కార్నర్ విస్తరించడం ప్రారంభమైందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**అభ్యర్థి ఎంపిక**

ఈ ఉప ఎన్నికలో అభ్యర్థి ఎంపికను కాంగ్రెస్ చాలా వ్యూహాత్మకంగా చేపట్టింది. స్థానికంగా ప్రజల్లో మంచి ఇమేజ్ ఉన్న అభ్యర్థిని ముందుకు తేవడం, విభాగాల వారీగా డోర్-టు-డోర్ ప్రచారం, బూత్‌ల వారీగా బాధ్యతల పంపిణీ వంటి అంశాలు ఫలితాల్లో ప్రతిఫలించాయి.

అంతేకాక, కాంగ్రెస్ శ్రేణుల్లో గతేడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏర్పడిన ఆత్మవిశ్వాసం ఈ ఉప ఎన్నికలో పూర్తి స్థాయిలో ప్రతిఫలించింది.

**బీఆర్ఎస్ సంక్షోభం, కాంగ్రెసుకు అవకాశం**

బీఆర్ఎస్ లో ఇటీవల నెలకొన్న అసంతృప్తి, ఎన్నికల అనంతరం పార్టీ పడిన మానసిక ఒత్తిడి, నాయకత్వంపై పెరుగుతున్న ప్రశ్నలు- ఇవి అన్నీ కలిసి కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి.

ఒకప్పుడు GHMC ప్రాంతంలో అజేయంగా భావించిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతి ఉప ఎన్నికను ప్రతిష్ఠగా తీసుకునే పరిస్థితికి చేరింది. జూబ్లీహిల్స్ ఓటరు ఈసారి ట్రెండ్ మార్చడం పార్టీ భవిష్యత్తుపై ముద్ర వేయగల పరిణామమని విశ్లేషకుల అభిప్రాయం.

**రాష్ట్ర నేతృత్వానికి బూస్ట్**

ఈ గెలుపు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరొక రాజకీయ అంచనాను అందించింది. "హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు అవకాశాలు లేవు" అనుకున్న వాదన ఇప్పుడు బలహీనపడుతోంది.

కొత్త పెట్టుబడులు, పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు, నగరాభివృద్ధిపై ప్రభుత్వ ఫోకస్ - ఇవన్నీ జూబ్లీహిల్స్ ఫలితంతో మరింత విశ్వసనీయమయ్యాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

**ఎన్నికల దిశగా ముందడుగు**

జూబ్లీహిల్స్ గెలుపు రాబోయే GHMC ఎన్నికలకు ట్రైలర్ లాంటిదిగా పరిగణిస్తున్నారు. నగరంలో కాంగ్రెస్ ఇప్పటివరకు బలహీన స్థితిలో ఉండటం... ఇప్పుడు ఒక్కో డివిజన్‌లో బలమైన పోటీకి సిద్ధమవుతుందనేది నేతల అభిప్రాయం. ముఖ్యంగా యువతలో, ఐటీ ఉద్యోగుల్లో, మధ్యతరగతి వర్గాల్లో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పార్టీ అంతర్గత అంచనా.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం చిన్నదైనా ప్రభావం పెద్దది. ఎందుకంటే ఇది నగర రాజకీయాల్లో శక్తి సమీకరణాల మార్పు ప్రారంభ దశగా పరిగణించవచ్చు. కాంగ్రెస్‌కు ఇది కేవలం ఓ గెలుపు మాత్రమే కాదు... 'మళ్లీ పట్టణ ఓటర్ని ఆకట్టుకునే శక్తి ఉంది' అనే మనస్తత్వాన్ని పెంచిన మైలురాయి.

# తొలి టెస్టులో ఘోర పరాజయం...

- **డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్**
- **ఈడెన్ గార్డెన్స్ టెస్టులో భారత్‌పై దక్షిణాఫ్రికా ఘనవిజయం**
- **30 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి**
- **15 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సఫారీల టెస్టు గెలుపు**
- **డబ్ల్యూటీసీ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకిన దక్షిణాఫ్రికా**
- **నాలుగో స్థానానికి పడిపోయిన భారత్**
- **కెప్టెన్ బవుమా, స్పిన్నర్ హార్మర్ సఫారీ విజయంలో కీలకం**

**కోల్‌కతా, సిద్దిపేట పవర్ :**

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (WTC) 202527 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో 24 పాయింట్లు చేరగా, వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ (PCT) 66.67కి పెరిగింది. మరోవైపు ఈ ఓటమితో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత పీసీటీ 54.17గా ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, శ్రీలంక మూడో స్థానానికి పరిమితమైంది.

స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై జరిగిన ఈ ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతేకాకుండా, భారత గడ్డపై 2010 తర్వాత సఫారీలకు ఇదే తొలి టెస్టు విజయం కావడం గమనార్హం.

124 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, సఫారీ స్పిన్నర్ల ధాటికి 93 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) మరోసారి తన మాయాజాలంతో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, కేశవ్ మహారాజ్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టాడు. లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో భారత్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మెడ గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు దూరమవడం కూడా జట్టుపై ప్రభావం చూపింది.

వాషింగ్టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, కీలక సమయంలో సుందర్‌ను మార్‌క్రమ్, అక్షర్‌ను కేశవ్ మహారాజ్ ఔట్ చేయడంతో భారత ఓటమి ఖాయమైంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయి అజేయంగా 55 పరుగులు చేశాడు. 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు కీలకమైన 44 పరుగులు జోడించి, జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఈ భాగస్వామ్యమే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన సైమన్ హార్మర్, మొత్తంగా 8 వికెట్లతో దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ ఏడాది ఆరంభంలో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాను ఓడించి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన దక్షిణాఫ్రికా, ఇప్పుడు భారత గడ్డపై అవే ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం నుంచి గువహటిలోని ఏసీఏ స్టేడియంలో ప్రారంభం కానుంది.



# ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు. చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పారిశ్రామిక, సినీ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు. "హైదరాబాద్‌కు చారిత్రకంగా చార్మినార్, గోల్కొండ కోట వంటి అద్భుతాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో హైటెక్ సిటీ మరో అద్భుతంగా నిలిచింది. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ నాలుగో అద్భుతంగా చేరింది. ఇది తెలంగాణకు దక్కిన గొప్ప ఆస్తి" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ అవార్డులను ఏర్పాటు చేసిన వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలలో రామోజీ ఫిల్మ్ సిటీ పోషించిన పాత్రను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ఆస్కార్ స్థాయికి చేరిందంటే అందుకు రామోజీ ఫిల్మ్ సిటీ, ఇక్కడి స్టూడియోలు అందించిన చేయూత ఎంతో ఉంది" అని వివరించారు.

ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఈనాడు పత్రిక 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ, రామోజీరావు తెలుగు ప్రజల దినచర్యలో భాగమైపోయారని అన్నారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడటాన్ని ఆయన ఒక అలవాటుగా మార్చారు. ఇది రాజకీయ నాయకులకు సైతం ఒక వ్యసనంగా మారింది" అని తెలిపారు. తాను కూడా రోజూ ఈనాడు చదువుతానని, రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూస్తానని సీఎం తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రామోజీరావు తన జీవితంలో ప్రతి రంగంలో 'నెంబర్ వన్'గా నిలవడానికి రోజుకు 18 గంటలు శ్రమించారని, ఆయన స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రేవంత్ రెడ్డి కొనియాడారు.




# పంట కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

టన్నుల వడ్లలో ఇప్పటివరకు కేవలం 5-6 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. వాటికి సంబంధించిన బిల్లులు కూడా పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

హరీశ్‌రావు ప్రకారం, దాదాపు ₹1200 కోట్ల మేర ఎంఎస్‌పీ బకాయిలు, ₹200 కోట్ల బోనస్ బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. గత యాసంగి బోనస్ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు.

ఇక మక్క రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్క పండించినా, కొనుగోళ్లను ప్రభుత్వం ఆలస్యం చేసిందన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో ఎకరానికి 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామంటూ ప్రభుత్వం చెప్పడం సరైంది కాదన్నారు. కొన్ని జిల్లాల్లో ఎకరానికి 11-12 క్వింటాళ్ల పత్తి పండిందని, మిగతా పంటను రైతులు ఏమి చేయాలనేది పెద్ద ప్రశ్నగా మారిందన్నారు.

పత్తి రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మక్క రైతులను రాష్ట్ర ప్రభుత్వం, పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





# టోక్యో డెఫ్లింపిక్స్ 2025లో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్

మొదటిపేజీ తరువాయి

ISSF జూనియర్ వరల్డ్ కప్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో బంగారం పతకాన్ని సాధించాడు. వీటితో పాటు 2024 సెప్టెంబర్ లో వరల్డ్ డెఫ్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ మూడో గోల్డ్ సాధించాడు. జర్మనీలోని హనోవెర్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్‌టీమ్ ఫైనల్లో శ్రీకాంత్-మోహిత్ సంధు 17-5 స్కోరుతో ఇండియాకే చెందిన నటాషా జోషి-మొహమ్మద్ మూర్తజాపై గెలిచింది. నటాషా, మూర్తజాకు సిల్వర్ లభించింది. కాగా, ధనుశ్ఇప్పటికే 10 మీ. ఎయిర్‌రైఫిల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లోనూ స్వర్ణాలు సొంతం చేసుకున్నాడు.

# నా సోదరిని అవమానిస్తే ఊరుకోను

మొదటిపేజీ తరువాయి

దానం చేసిన విషయాన్ని అడ్డం పెట్టుకుని, పార్టీ టికెట్ కోసమే అలా చేశానని ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సన్నిహితుల ఆదేశాలతోనే ఇదంతా జరిగిందని ఆమె ఆరోపణలు చేశారు. ఈ ఘటనల తర్వాత రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు.

సోదరి ఉదంతంపై తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. "నాకు జరిగిన అవమానాన్ని నేను భరించాను. కానీ నా సోదరికి జరిగిన అవమానాన్ని సహించలేను. మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న ద్రోహులను బీహార్ ప్రజలు క్షమించరు" అని హెచ్చరించారు. ఈ క్రమంలో తన తండ్రి లాలూ యాదవ్‌కు భావోద్వేగ పిలుపునిచ్చారు. "నాన్నా, ఒక్క సంకేతం ఇవ్వండి చాలు. ఈ ద్రోహులను ప్రజలే ఖననం చేస్తారు. ఇది పార్టీల పోరాటం కాదు, కుటుంబ గౌరవం, ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం పోరాటం" అని పేర్కొన్నారు.

ఈ కుటుంబ వివాదంపై ఇతర పార్టీలు స్పందించాయి. జేడీయూ దీన్ని "యాదవ్ ఇంట్లో మహాభారతం"గా అభివర్ణించగా, ఆర్జేడీ మాత్రం ఇది కుటుంబ అంతర్గత విషయమని పేర్కొంది. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత యాదవ్ కుటుంబంలో మొదలైన ఈ అంతర్గత కలహాలు పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# రేవంత్ వర్సెస్ మెస్సీ టీం

- హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్
- తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా మార్పు
- ప్రపంచానికి గ్రామీణ స్థాయి స్కిల్స్
- పీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్ గౌడ్

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

హైదరాబాద్‌లో త్వరలో కీలకమైన ఫుట్‌బాల్ మ్యాచ్ జరగబోతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజ ఆటగాడు లియోనల్ మెస్సీ టీంల మధ్య ప్రత్యేక మ్యాచ్ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కరాటే ఆల్ ఇండియా ఓపెన్ ఛాంపియన్‌షిప్2025 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఎక్కడ నిర్వహించినా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. దీంతో పాటు, రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీలో ఆటల రూపు రేఖలు మార్చబోతున్నామన్నారు. గ్రామీణ స్థాయిలోనే క్రీడాకారుల స్కిల్‌స్‌ను గుర్తించి, వారిని ప్రపంచానికి పరిచయం చేస్తామని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించడం, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం తమ లక్ష్యం అని ఆయన తెలిపారు.




## గజ్వేల్ పద్మశాలి సంఘం పద్మశాలిల పేదలకు చేయుత

- గజ్వేల్ పద్మశాలి సంఘం ప్రసిడెంట్ బోల్లిబత్తుల దేవదాస్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతి-నిధి**



గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి నిరుపేద చేనేత కార్మికులు ఆడెపు జగదీష్. బింగి ఆంజనేయులు దేవసాని పోశెట్టి కుటుంబాలకు ఆదివారం రూ.5,000/ రూపాయల విలువగల బియ్యము నిత్యవసర సరుకులను అందజేశారు. పద్మశాలి సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారం తరువాత తొలి సహాయం అందజేయడం జరిగిందని పద్మశాలి అధ్యక్షుడు బోల్లిబత్తుల దేవ దాసు అన్నారు. మునుముందు ఇంకా అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పద్మశాలి కుల బంధువులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటామన్నారు. కుల బంధువులందరూ మమ్ములను ఆశీర్వదించి గెలిపించినందుకు వారికి మేము రుణపడి ఉంటామన్నారు. వారికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అనేక రకాలైన సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు. కోట కిషోర్ ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్ సహాయ కార్యదర్శి పాషికంటి శ్రీనివాస్ ,సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు గాడిపల్లి అనూప్ జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి కుడికాల రమేష్ గజ్వేల్ యువజన అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్ కుమార్ యువజన ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల నాగరాజు నేత యువజన సంఘ ఉపాధ్యక్షులు సబ్బని చంద్రమౌళి దేవసాని వాసుదేవ్ సిద్దిపేట్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, పద్మశాలి గౌరవ ముఖ్య సలహాదారుడు తల కొక్కుల మధుసూదన్ మంగళ్పల్లి సత్యం. విష్ణు. నర్సింలు భాస్కర్ ప్రసాద్ నల్ల శివకుమార్ పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని వాకిటి శ్రీహరిని
# కలిసిన అనిల్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతి-నిధి :**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడిపరిశ్రమాబివృద్ధి మత్స,క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకిటి శ్రీహరి చాలా ఆప్యాయంగా మాట్లాడి ,శాలువతో సత్కరించి యువజన కాంగ్రెస్ సేవలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం అని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని మంత్రి సూచించారు.అని రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్,ప్రభుదాస్,నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐబొమ్మ, బప్పం టీవీ క్లోజ్

- దమ్ముంటే పట్టుకోండని సవాల్ విసిరిన రవి
- ఛాలెంజ్‌గా తీసుకున్న సైబర్ క్రైం పోలీసులు
- అరెస్ట్ చేసి వెబ్‌సైట్ లాగిన్స్ వివరాలు రాబట్టి..
- ఐబొమ్మ వైబ్‌సైట్లను క్లోజ్ చేసిన అధికారులు
- నేడు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

ఐ బొమ్మ (బప్పం) వెబ్‌సైట్‌కు తెరపడింది. దీని నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు అతని నుంచి వెబ్ లాగిన్‌స్‌తో పాటు సర్వర్ వివరాలు తెలుసుకుని వెబ్‌సైట్‌ను మూసివేశారు. దాంతో ఈ వెబ్‌సైట్ ప్రస్తుతం ఓపెన్ కావడం లేదు. కాగా, రవిని వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలంటూ నేడు సైబర్ సెల్ అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

**సవాల్ చేసి కటకటాల్లోకి...**

దమ్ముంటే నన్ను పట్టుకోండి చూద్దామంటూ రవి పోలీసులకు సవాల్ విసురుతూ కొంతకాలం క్రితం ఓ వీడియోను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. నా వెబ్‌సైట్ జోలికి వస్తే అందరి బతుకులు బయట పెడతానంటూ రవి బెదిరింపులు కూడా చేశాడు. కోట్లాది మంది డేటా తన వద్ద ఉన్నదని.. నన్ను టార్గెట్ చేస్తే ఏం చేయాలో తెలుసంటూ హెచ్చరికలు చేశాడు. దీనిని సైబర్ క్రైం పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకున్నారు. పైరసీ కేసులో గతంలో అరెస్ట్ చేసిన నిందితుల నుంచి రవికి సంబంధించిన కీలక వివరాలు తెలుసుకున్నారు. వీటి ఆధారంగా అతనిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఫ్రాన్స్ నుంచి వచ్చి కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా అపార్ట్‌మెంట్‌లోని తన ఫ్లాట్‌లో ఉన్న రవిని అరెస్ట్ చేశారు.

**వెబ్‌సైట్ క్లోజ్...**

దాడి సమయంలో రవి ఫ్లాట్ నుంచి కంప్యూటర్లు, హార్డ్ డిస్కులు, కొన్ని సినిమాలకు సంబంధించిన హెచ్‌డీ ప్రింట్లను సైబర్ క్రైం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రవి నుంచి వెబ్ లాగిన్స్, సర్వర్ వివరాలు తీసుకున్నారు. వీటి ద్వారా ఐ బొమ్మ వెబ్‌సైట్‌ను క్లోజ్ చేసేశారు. ఇక, శనివారం రాత్రి రవిని నాంపల్లి కోర్టు మెజిస్ట్రేట్ నివాసంలో హాజరు పరిచారు. 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో చెంచల్‌గూడ జైలుకు తరలించారు. పైరసీ రాకెట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో రవిని వారం రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ నేడు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.






**అభినందించిన ఆనంద్...**

ఐ బొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులను ప్రస్తుతం హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న హైదరాబాద్ మాజీ కమిషనర్ సీవీ ఆనంద్ అభినందించారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు సవాల్ విసిరిన రవికి సరైన సమాధానం ఇచ్చారంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ , సైబర్ క్రైం డీసీపీ దార కవితలను ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**కొమురవెల్లి, నవంబర్ 16 (సిద్దిపేట పవర్)**

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని కలెక్టర్ హైమావతి ఆదివారం దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర (స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాల) ఏర్పాట్ల గురించి దేవాలయ ఈవో వెంకటేష్ తో చర్చించారు. అర్చకులు వేద ఆశీర్వచనం, స్వామివారి ప్రసాదం చేసిన వస్త్రాలు కలెక్టర్కి అందజేశారు. ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ తదితరులున్నారు.




## తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థ
## అధ్యక్షురాలు కవిత పర్యటన

**ఖమ్మం,నవంబర్ 16 (సిద్దిపేట పవర్):**

ఈనెల 18 తారీకు ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా ఖమ్మంలో వివిధ సమస్యలపై పరిష్కారం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి జిల్లా విద్యావంతులను మరియు మేధావులు తో కలిసి జిల్లా విషయాలు తెలుసుకొనుట కొరకు ఖమ్మం వస్తున్నారు . ఈ మేరకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకి రాజు మరియు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కవిత అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకునే వరకు తెలంగాణ ఆడబిడ్డగా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా పాలకుర్తి కృష్ణ గుర్తు చేశారు . తెలంగాణ ఆదివాసి ఎరుకుల కులస్తులకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాల్లో మీకు తోడుగా ఉంటానని మాట ఇస్తూ వారి నాయకత్వంలో పనిచేయుటకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు తెలంగాణ ఆదివాసి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడుపాలకుర్తి కృష్ణ నీ ఇటీవల హైదరాబాద్ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో నియమిస్తున్నట్టు కవిత లోకిని రాజు పాలకుర్తి కృష్ణ అనే నియమిస్తున్నట్టు ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలికి పాలకుర్తి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు .




## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి
## ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఘనంగా కార్తీక వనభోజన సమారాధన మహోత్సవం
- శివకుమార్-శ్రీలత దంపతులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతిని-ధి:**

గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు రిమ్మనగూడ లోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ కిమ్స్ హాస్పిటల్ శివకుమార్‌శ్రీలత దంపతులు, కుటుంబ సభ్యుల సౌజన్యంతో కార్తీక మాసం వనభోజన సమారాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీకమాస వనభోజన సమారాధన మహోత్సవ కార్యక్రమానికి సహకరించిన శివకుమార్ శ్రీలత దంపతులను వేద పండితులు శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శివకుమార్‌శ్రీలత దంపతులు మాట్లాడుతూ అందరికీ శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ కార్తీకమాసం పురస్కరించుకొని గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ, ధాత్రి నారాయణ కళ్యాణం, సాలగ్రామ పూజ యజమానులకు మహా ఆశీర్వాదం వివిధ పూజలు నిర్వహించి అనంతరం కార్తీక వన భోజనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇలాంటి మహోత్తరమైన దైవ కార్యక్రమంలో పాల్గొనడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కార్తిక మాస వనభోజన సమారాధన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, వేద పండితులు ఆర్యవైశ్య నాయకులు మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్తీక వనభోజన సమారాధన మహోత్సవం

- శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- ఆ కలియుగ దైవం ఆశీస్సులు, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి
- ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసా చార్యులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు రిమ్మనగూడ లోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ కిమ్స్ హాస్పిటల్ శివకుమార్‌శ్రీలత దంపతులు, కుటుంబ సభ్యుల సౌజన్యంతో కార్తీక మాసం వనభోజన సమారాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ సేవా వాహిని సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శేషం శ్రీనివాసా చార్యులు మాట్లాడుతూ అందరికీ శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ కార్తీకమాసం పురస్కరించుకొని గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ, ధాత్రి నారాయణ కళ్యాణం, సాలగ్రామ పూజ యజమానులకు మహా ఆశీర్వాదం వివిధ పూజలు నిర్వహించి అనంతరం కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే కార్తీక మాస వనభోజన సమారాధన మహోత్సవ కార్యక్రమానికి సహకరించిన గజ్వేల్ కిమ్స్ హాస్పిటల్ శివకుమార్‌శ్రీలత దంపతులు, కుటుంబ సభ్యులకు ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ గజ్వేల్ శ్రీలత శివకుమార్ మాట్లాడుతూ ఇలాంటి మహోత్తరమైన దైవ కార్యక్రమంలో పాల్గొనడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కార్తిక మాస వనభోజన సమారాధన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, టిఎండి లక్ష్మణ్, డాక్టర్ నరేష్‌బాబు, నంగునూరి సత్యనారాయణ, ఉప్పల రమేష్, అత్తెల్లి కిషన్, రుక్మయ్య అయిత సత్యనారాయణ, జె శ్రీనివాస్, గుంటుకు మల్లేశం, ఎన్ బి ప్రభాకర్, కైలాస ప్రశాంత్, దొంతుల సత్యనారాయణ, జె రాజనారాయణ, మడిపెడిగే గాలయ్య, నేతి కృష్ణమూర్తి, మందాల తిరుపతి రెడ్డి,మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఐకెపి సెంటర్లను పరిశీలించిన సిద్ధిపేట ఏసిపి రవీందర్ రెడ్డి

**మిరుదొడ్డి , సిద్దిపేట పవర్ :**

మిరుదొడ్డి మండలం లోని మల్లుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోనీ ఐకెపి సెంటర్ ను సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలతో మాట్లాడి ప్రస్తుతం జరుగుతున్న దొంగతనల గురించి సైబర్ నేరాల గురించి ముఖ్యంగా విద్యార్థులు ఆన్లైన్లో గేములు ఆడి డబ్బులు పోగొట్టుకోవడం ఫేక్ అప్లను నమ్మి మోసపోకూడదని మద్యం తాగి వాహనం నడపద్దని వివరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వారికి పలు సూచనలు చేసిన సిద్దిపేట ఎ.సి.పి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో దుబ్బాక సి.ఐ, పాలెపు శ్రీనివాస్ మిరుదొడ్డి ఎస్ఐ మరియు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు




## నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు

- **దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక , సిద్దిపేట పవర్ :**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోనిలోని ఉన్న 20 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే కొద్ది రోజులుగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు పెండింగ్లో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పెండింగ్లో ఉన్న నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. 20 వార్డులలో డ్రెయినేజీ వ్యవస్థ సమస్యలను పరిష్కరించడానికి, ప్రతి వార్డుకు రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరు చేసిన నిధులతో స్థానిక మాజీ కౌన్సిలర్లు వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని రామసముద్రం చెరువు కట్ట, పెద్ద చెరువు కట్ట, ఏదుల్లా చెరువు కట్ట లను సుందరీకరణం తీర్చిదిద్దేందుకు 5,5 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే డీపీఆర్ తయారు చేసి టెండర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా ధర్మాజీపేట ఊరిలో నుంచి చేరువాపూర్ వెళ్లే బీట్ రోడ్డు కు రూ.4 కోట్లు మంజూరయ్యాయని.. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని రోడ్లు పూర్తిగా డ్యామేజ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు డ్యామేజ్ అయిన రహదారుల మరమ్మత్తుల కొరకు అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు కూడా మరమ్మతులు చేపట్టలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ రోడ్లు,ఆర్.అండ్. బీ రోడ్లు పూర్తిచేయాలని డిమాండ్ చేయడం జరిగింది..



# 100 పడకల ఆసుపత్రిని తెచ్చిన గొప్ప నాయకుడు మదన్ మోహన్..







- **సిద్దిపేట మెడికల్ కాలేజీ కి మదన్ మోహన్ పేరు పెట్టేలా సీఎం కి ఉత్తరం రాస్తా.**
- **మాజీ మంత్రి హరీష్ రావు.**

**సిద్దిపేట పవర్ :**

సిద్దిపేట పట్టణంలోని విక్టరీ చౌరస్తా వద్ద గల పార్క్ ప్రాంగణంలో సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే దివంగత ఆనంతుల మదన్ మోహన్ విగ్రహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ మంజూరు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలకు మదన్ మోహన్ పేరు పెట్టేలా కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాల కంటే వ్యక్తులు చేసిన కృషి గొప్పది అని అన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఎన్నికలో మదన్ మోహన్‌ను గెలిపించారని.. మలిదశ ఉద్యమం ఎన్నికల్లో కేసీఆర్‌ను గెలిపించారని హరీశ్‌రావు అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని ఆయన గొప్పగా నడిపారని కొనియాడారు. మదన్ మోహన్ గురించి నిన్న కేసీఆర్ నాతో గంట సేపు చర్చించారని అన్నారు. సిద్దిపేటకు



కేసీఆర్‌కు, సిద్దిపేటకు మదన్ మోహన్ కు విడదీయరాని సంబంధం ఉందని వ్యాఖ్యానించారు. పార్టీలు, రాజకీయాలు శాశ్వతం కాదని.. వ్యక్తులు చేసిన సేవలే శాశ్వతం అని చాటి చెప్పడమే మన సిద్దిపేట విజన్ అని హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటకు సేవ చేసిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఒక రాజకీయ నేతగా కాకుండా ఒక వ్యక్తిగా మదన్ మోహన్ తనదైన శైలిలో సిద్దిపేటకు సేవ చేశారని చెప్పారు. అందుకే వారికి ఈ గౌరవం దక్కిందని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన గురువారెడ్డికి ఇక్కడే విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఇప్పుడు మదన్ మోహన్‌ను స్మరిస్తూ గౌరవంగా , ఘనంగా విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు.

తెలంగాణ ఉద్యమంలో మదన్ మోహన్ అనాడు విశేషంగా కృషి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఆ స్పూర్తితో కేసీఆర్ ఉద్యమించి ఏకంగా తెలంగాణనే సాకారం చేశారని అన్నారు. స్వరాష్ట్రం సాకారమైనప్పుడు మదన్ మోహన్ ఉంటే ఎంతో సంతోషించేవారని అన్నారు. ఈనాడు సిద్దిపేట అభివృద్ధి గురించి దేశ, విదేశాల్లో ప్రశంసలు దక్కుతుంటే మదన్ మోహన్ గారీ ఆత్మ సంతోషిస్తూ ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అల్టిమేట్‌గా ఆయన కూడా సిద్దిపేట అభివృద్ధిని కాంక్షించారని.. ఆ తర్వాత కేసీఆర్, ఇప్పుడు నేను కూడా సిద్దిపేట ప్రజల కోసమే శక్తికి మించి పని చేశామని అన్నారు. కొంతమంది నన్ను అన్నారని.. ఆయన వేరే పార్టీలో పని చేశారని తెలిపారు. ఆయన మరణం తర్వాత వాళ్ల పార్టీ వాళ్లు కూడా ఆయన సేవలను గుర్తించలేదని.. మనం ఎలా విగ్రహం పెడతామని అన్నారని పేర్కొన్నారు. కానీ మదన్ మోహన్ సేవలను పార్టీలకు అతీతంగా గుర్తించాలని , ఆయన కృషి శాశ్వతంగా సిద్దిపేట చరిత్రలో నిలవాలని చెప్పి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

పార్టీలకు అతీతంగా పని చేసి పెట్టడమే సిద్దిపేట నాయకుల విజన్‌గా ఉండాలనేది తన తపన అని హరీశ్‌రావు తెలిపారు. అందుకే నా దగ్గరకు వచ్చే వాళ్ళలో అన్ని పార్టీల వాళ్ళు ఉంటారని.. పనులు చేసుకెళ్తారని అన్నారు. ఆ రోజుల్లో సిద్దిపేటలో 100 పడకల ఆసుపత్రిని తెచ్చిన గొప్ప నాయకుడు మదన్ మోహన్ అని.. సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్ మోహన్ పేరు పెట్టేలా ముఖ్యమంత్రికి ఉత్తరం రాస్తానని చెప్పారు.

## సిద్దిపేట జిల్లా మాజీ బీఎస్పీ అధ్యక్షుడు ఓంప్రకాష్ నూతన గృహప్రవేశానికి హాజరైన నాయకులు

- **యం ఆర్పీయస్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు**
- **ఎంపీటీసీ ల ఫోరమ్ తాజా మాజీ ఎంపీటీసీ, బీ ఆర్ యస్ సోషల్ మీడియా నాయకులు**

**గజ్వేల్ , సిద్దిపేట పవర్ :**

జగదేవపూర్ మండలం పిర్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్సిద్దిపేట జిల్లా మాజీ బీఎస్పీ అధ్యక్షుడు ఓంప్రకాష్ పీర్లపల్లి గ్రామంలో నూతన గృహప్రవేశానికి కార్యక్రమంలో యం ఆర్ పీయస్ రాష్ట్ర నాయకులు దళిత రత్నా అవార్డు గ్రహీత పొన్నాల కుమార్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి,తాజా మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి యస్



పి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు ఓంప్రకాష్ నూతన గృహప్రవేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఓం ప్రకాష్ కుటుంబికులు చూపించిన ప్రేమాప్యాత్యాలు మర్యాదలు ఎంతో సంతోష పరిచయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ యస్ సోషల్ మీడియా అధ్యక్షుడు బైరం శివకుమార్ బీ ఆర్ యస్ నాయకుడు రామచంద్రం హాజరయ్యారు.

## విద్యార్థులకు మెనులో చేపల కర్రీ..

- **పౌష్టికహారం అందించెందుకు కృషి**
- **మటన్, చికెన్ తో చేపల కరీ**
- **విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం**

**దుబ్బాక , సిద్దిపేట పవర్ :**

గురుకుల పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికహారం అందించాలని ఉద్దేశ్యం తో తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు సమయానికి ఆహారం తీసుకున్నాటైతే విద్యార్థులు మంచిగా చదువుకుంటారని విద్యార్థుల ఆహార మెను గ్రుడ్డు, చికెన్, మటన్, తో పాటు చేపల కరీ ని పెట్టేందుకు కృషి చేస్తుంది. అందులో భాగంగా ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట ఎల్లమ్మ చెరువులో చేపలను విడిచి అనంతరం మాట్లాడారు. త్వరలో గురుకుల విద్యార్థులకు పౌష్టికహారంలో భాగంగా చేపల కరీ ని అందించనున్నది. విద్యార్థులకు నాణ్యమైన విద్యాతో పాటు పౌష్టికహారం అందిచడం లక్ష్యం పని చేస్తుందని దీనికి నిదర్శనం.



## మదన్మోహన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

- **మదన్మోహన్ గారి జయంతి సందర్భంగా సిద్ధిపేట పట్టణంలో అన్నదాన కార్యక్రమం సేవ కార్యక్రమాలు**
- **సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

**సిద్ధిపేట , సిద్ధిపేట పవర్ :**

ఎప్పటికీ మరచిపోలేని గొప్ప నాయకుడు మదన్మోహన్అని ఆయన ఎల్లప్పుడూ సిద్ధిపేట నియోజకవర్గ ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అన్నారు. సిద్ధిపేటలో మాజీ మంత్రి కిశే కాంగ్రెస్ పార్టీ నాయకుడు మదన్మోహన్ గారి జయంతి సందర్భంగా సిద్ధిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మదన్మోహన్ గారి ప్రియ శిష్యుడు మార్క్ సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మార్గ సతీష్ గౌడ్ మాట్లాడుతూ సిద్ధిపేట కీర్తిని ఢిల్లీకి చాటిచెప్పిన మహోన్నతమైన నాయకుడు మదన్మోహన్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని సిద్ధిపేట నుంచి ఉద్యమం ప్రారంభించారు అని అన్నారు. మాజీ మంత్రి కీశే మదన్మోహన్ గారు చేసిన కృషి మరువలేనిది అని సిద్ధిపేట అభివృద్ధికి పునాది వేసి తనదైన శైలిలో పాటు పడ్డారు అని అన్నారు. సిద్ధిపేట ప్రాంత ప్రజలకు 30 వేలకు పైగా ఉపాధి కల్పించిన మహనీయుడు అని ఆయన దగ్గరికి ఉపాధి కావాలని వెళ్లితే తప్పకుండా సహాయం చేసే గొప్ప మనస్సు కలిగియున్న నాయకుడు అని అన్నారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం అని మనం అందరంతో పాటు రాబోయే తరాల వారు మదన్మోహన్ ఆశయాలను ముందుకు తీసుక్ వెళ్ళాలి అని అన్నారు. త్వరలోనే ముస్తాబాద్ చౌరస్తా వద్ద మదన్మోహన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అని చౌరస్తాకు మదన్మోహన్ గారి చౌరస్తా గా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి సఖి ఆనంద్ గంప మహేందర్ రావు గంప వేణు చాంద్ మియా కలీముద్దీన్ గయాసుద్దీన్.



అర్షద్. వహాబ్ బబ్బూ ఇమ్రాన్ అలీ. విజయ్ దానిలా.రషద్.రజనీ. సంతోషి. సనా. నర్సవ. భవాని బీజాన్ బి. తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి

- **బీరకాయల తిరుపతి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**నంగునూరు, సిద్దిపేట పవర్ :**



విద్యారంగ సమస్యలను పరిష్కరించి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల కార్యవర్గ సమావేశం సిద్దిపేటలోని సరస్వతీ శిశు మందిర్ లో శనివారం రాత్రి జరిగింది. తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టు మంజూరు చేసి,పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి తరగతి ఒక ఉపాధ్యాయ పోస్టును కేటాయించడంతో పాటు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులను మంజూరు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు(ఉమ్మడి సేవా నిబంధనలు) రూపొందించి పదోన్నతులు కల్పించాలని కోరారు. తద్వారా పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేసి విద్యారంగాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం నాన్చుడు వైఖరి అవలంభిస్తోందని వాపోయారు. తక్షణమే విద్యావ్యవస్థను పటిష్టం చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తపస్ సిద్దిపేట డివిజన్ ఇంఛార్జి అనుముల వీరేశం మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం అయిన తపస్ ను ఉపాధ్యాయులందరూ ఆదరించి, తపస్ లో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులకు ఇవ్వాల్సిన డి.ఎ. ప్రకటించాలని డిమాండ్ చేశారు. తపస్ నంగునూరు మండల ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. పాఠశాలలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ సిద్దిపేట జిల్లా నాయకులు కత్తుల రాంరెడ్డి, దుద్దేడ పరశు రాములు, ధీకొండ గోవర్ధన్, సతీశ్, మండల కార్యవర్గ సభ్యులు బొజ్జ చంద్రకాంత్, శ్రీనివాస్ రెడ్డి, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు..!

- **ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోండి..**
- **10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక అభివృద్ధి శూన్యం..**
- **శ్రీనివాస్ రెడ్డి చొరవతో రూ. 15 కోట్ల నిధులు విడుదల**

**దుబ్బాక, సిద్దిపేట పవర్ :**

దుబ్బాక మున్సిపల్ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దుబ్బాక మున్సిపాలిటీ కి 15 కోట్ల నిధులు విడుదల చేసింది ఈ ప్రాంత అభివృద్ధి జరగకుండా చేయాలని ఉద్దేశంతోనే బి ఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు గత పది సంవత్సరాల పాలనలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు తీసుకువచ్చింది అభివృద్ధి ఎంత చేసిందో ప్రజలకు తెలియజేయాలి తప్పుడు ప్రచారాలు చేస్తూ కాలం కడుపుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేయకుండా చిల్లర రాజకీయాలు మానుకోవాలని అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి ఒక్క నిధులను ఈ ప్రజా పాలనలో ప్రజలకు అందజేయాలని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, రాంచంద్ర రెడ్డి, సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.

# పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రీకెట్....

- **పోలీస్, జర్నలిస్ట్ ప్రభుత్వనికి రెండు స్తంబాలు...**
- **ఎమ్మెల్యే రోహిత్ రావు...**
- **జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు...**

**మెదక్, సిద్దిపేట పవర్ :**

మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హోరాహోరీగా ఆదివారం సాగింది. ఇందుకు మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదిక అయింది. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు జట్టు, మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ జట్టు హోరాహోరీగా తలపడగా పోలీస్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ఇరు జట్లకు ట్రోఫీ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ మైదానం కోసం తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. క్రీడా స్పూర్తితో ఉద్యోగరీత్యా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రశాంతమైన వాతావరణం లో ఈ మ్యాచ్ ఆడడం సంతోషదాయకమన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిరంతరం మెదక్ నియోజకవర్గం అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు క్రీడా స్ఫూర్తితో జర్నలిస్టులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రెండు నెలలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన క్రికెట్ మైదానం పూర్తవుతుందన్నారు. ఇందుకు పిచ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ మైదానంలో పోలీసులే కాకుండా క్రీడా నైపుణ్యం ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జర్నలిస్ట్ మిత్రులు, జిల్లా లోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు...






# అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గం " దుబ్బాక "."!

- **ఒకరిపై ఒకరు తప్ప అభివృద్ధిపై లేదు ఆలోచన..**
- **మరమ్మత్తుకు మేము.. అంటే మేము**
- **హామీలు అన్ని ఉత్తామాటలే..**
- **హొరహోరిగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**దుబ్బాక, సిద్దిపేట పవర్ :**




నాటి నుండి నేటి వరకు పాత దొమ్మాట నియోజకవర్గం.. నేడు దుబ్బాక నియోజకవర్గం గా మారింది. నాటి నుండి నేటి వరకు దుబ్బాక అభివృద్ధి కి నోచుకోలేదు. ప్రస్తుత రాజకీయ నాయకులు మాత్రం మేము చేశాము.. మేము చేశామామని చెప్పుకోవడం తప్ప చేసింది ఏమి లేదు. దుబ్బాక లో ప్రభుత్వ కార్యక్రమాలు హోరాహోరిగా చేస్తున్నారు. ఇటీవల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు విడివిడిగా పంపిణీ చేయండం పట్ల పలువురు విమర్శలు తవిస్తున్నారు. ఒకే రోజు ఇటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, అటు సీఎస్ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేయడం విడ్డురం..! దుబ్బాక అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి.. అక్కడే ఉన్నట్లు అనే చందంగా ఉందన్నారు. నేడు అది చేసింది ఇది చేసిన చెప్పుకోవడం తప్ప చేసింది శూన్యం.. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్నో నిధులు మంజూరు చేశారు. కానీ అభివృద్ధి చేసింది ఏమి లేదు. ప్రస్తుతం దుబ్బాక అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయ్యాయి.. "నేడు చేసిన అభివృద్ధియే..నాడు చేసిన విదంగా నే నేడు కూడా అదే విదంగా చేస్తారు. దానికి నిదర్శనమే..! " దుబ్బాక నియోజకవర్గం లో మాత్రం ఇటు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.. అటు కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిల మధ్య హోరాహోరీగా సాగుతుంది. ఇట్టి హోరును శాంతింప్ప చేయయాలని పలువురు కోరుతున్నారు. నియోజకవర్గం లో ఇతర పార్టీల నేతలు పార్టీ పేరు చెప్పుకోని గాళ్ళ ఎగరడం తప్ప.. వారితో చిన్న చీమ కు కూడా మేలు జరుగదు. రోజు మాత్రం తెల్లా బట్టలు వేసుకొని ఊరికి దిష్టిబొమ్మ లా తప్ప మరొకటి లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని దుబ్బాక అభివృద్ధికై పాటుపడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉత్తమ్ సారూ.. మా భూమిని కాపాడండి ..



**తెలంగాణ బ్యూరో సిద్దిపేట పవర్ :**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారూ.. మా భూమిని కాపాడాలని సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం చిన్న గారకుంట తండాకు చెందిన బాధితులు, గిరిజన రైతులు విజ్ఞప్తి చేశారు. గ్రామ పరిధిలోని 152 సర్వే నెంబర్లో తరతరాలుగా తమ అధీనంలో ఉన్న ఎకరన్నర భూమిని ఆక్రమించుకునేందుకు తమ తండాకు చెందిన బ్యాంకు ఉద్యోగి ధరావత్ సూర్యం అక్రమంగా పట్టా చేసుకొని గత అయిదేళ్లుగా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆర్థిక బలం ఉన్న సూర్యం వైపే ఉండి తమను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు.

శనివారం పోలీసులు దగ్గరుండి జెసిబితో పని చేయిస్తుండగా తాము అడ్డుకొని జేసీబీ, పోలీసులను వెనక్కి పంపించామని చెప్పారు. కోర్టులో ఉన్న భూమి విషయంలో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ప్రశ్నిస్తే అని చూడకుండా తమను నా నా బూతులు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చి సెటిల్మెంట్ చేసుకోవాలంటూ బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. సామాన్యులకు సమస్య ఉందంటూ పదుల సార్లు స్టేషన్ చుట్టూ తిరిగినా పట్టించుకోని పోలీసులు కోర్టు వివాదంలో ఉన్న భూమి విషయంలో ఎందుకు ఇంతలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారో అందులో ఉన్న మర్మమేమిటో పోలీస్ ఉన్నతాధికారులు చెప్పాలని రోదిస్తూ న్యాయం చేయాలని ఆదివారం కోరారు.

ఆందోళన వ్యక్తం చేసిన వారిలో ధరావత్ భోజ్య, బాలోజీ, లక్ష్మా, బలరాం, గుండ్య కుటుంబ సభ్యులు ఉన్నారు. కాగా ఈ విషయంపై పెన్ పహాడ్ ఎస్ఐ కాస్తల గోపి కృష్ణ వివరణ కోరగా.. భూమి వద్ద గొడవ అవుతుందని డయల్ 100కి కాల్ రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. భూమి వద్ద గొడవ కావడంతో ఇరు వర్గాలను అక్కడి నుంచి పంపించాం. ఉద్దేశపూర్వకంగా మేము అక్కడికి వెళ్లలేదని పేర్కొన్నారు

# నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు



**కౌడిపల్లి, సిద్దిపేట పవర్ :**

మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పా



# మెదక్ వైపు అభివృద్ధి పరుగులు...

- **మెదక్ అభివృద్ధి కోసం రూ 48.70 కోట్లు విడుదల.**
- **ఎమ్మెల్యే కృషితో మెదక్ కు మరిన్ని నిధులు రాబోతున్నాయి...**
- **మెదక్ ను సుందరనందనవనంగా తీర్చిదిద్దుతాం...**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్...**

**మెదక్, సిద్దిపేట పవర్ :**

మెదక్ యువ ఎమ్మెల్యే నాయకత్వంలో మెదక్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ స్పష్టం చేశారు.ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మెదక్ మున్సిపల్ అభివృద్ధి కి రూ 48.70 కోట్లు విడుదలయ్యాయన్నారు. టియుఎఫ్ఐడిసి ద్వారా రూ 34 కోట్లు, యూఐడిఎఫ్ ద్వారా రూ 14.70 కోట్లు వచ్చాయాని, వాటి ద్వారా మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల కాలేదన్నారు. పట్టణంలో ని ఆయా కాలనీల్లో ప్రధాన రోడ్లను పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్ లోని కేబుల్ బ్రిడ్జి తరహా లో మెదక్ లో ఉన్న బ్రిడ్జిలను సుందరికరిస్తామన్నారు. డబుల్ బెడ్ రూం కాలనీ, జర్నలిస్టు కాలనీల్లో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఏడుపాయల, మెదక్ చర్చి అభివృద్ధి కి రూ 70 కోట్లు ఇచ్చామన్నారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలను, ఆర్టియే కార్యాలయాలను త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే అహర్నిశలు శ్రమిస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చేందుకు ఎమ్మెల్యే రెడీగా ఉన్నారన్నారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం గౌడ్, లల్లూ,లక్ష్మీనారాయణ గౌడ్, హమీద్, ప్రవీణ్ గౌడ్, కోర్వి రాములు, హంజాద్ తదితరులు

